క్లుప్తంగా

అభివృద్ధి బాటలో పల్లె సీమలు



ముసునూరు: జగనన్న పాలనలో పల్లె సీమలన్నీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని గోపవరం, చింతలవల్లిల్లో గ్రామ సచివాలయాలు, డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని శనివారం వారిద్దరు ప్రారంభించారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. జగనన్న పాలనలో పల్లెసీమల్లో కార్యాలయ భవనాలు, నిర్మాణాలతో కుగ్రామాలు సైతం సర్వాంగ సుందరంగా మారుతున్నాయన్నారు. స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు కె.రాజానాయన, పి.గంగాధర్, జిల్లా రైతు సలహా మండలి నేత రవీంద్రారెడ్డి, సర్పంచ్ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

శాంతినికేతన్‌లో ఫ్రెషర్స్‌డే

తిరువూరు: స్థానిక శాంతినికేతన్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్లు శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఇంటర్మీడియట్‌లో మంచి మార్కుల సాధనకు చేయాల్సిన కృషిని వివరించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

అమ్మిరెడ్డిగూడెం(గంపలగూడెం): అమ్మిరెడ్డిగూడెం వైఎస్సార్‌సీపీ నాయకుడు మందపాటి ఉమామహేశ్వరరెడ్డిని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి పరామర్శించారు. ఆయన మాతృమూర్తి మందపాటి నాగేంద్రమ్మ(79) శనివారం మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి నాగేంద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

భారతీయ ప్రమాణాలపై వ్యాసరచన పోటీలు

నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని ఎస్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం స్టాండర్డ్ క్లబ్-1 ఆధ్వర్యంలో శనివారం భారతీయ ప్రమాణాలు, బ్యూరో ఆఫ్ ఇండియాపై అవగాహన సదస్సును నిర్వహించి అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవీపీ సిద్ధార్థ కళాశాల స్టాండర్డ్ క్లబ్ ఇన్‌చార్జి టీ శ్రీనివాస్, ఎస్ఆర్ఐ కళాశాల చైర్మన్ వెంకట్రావు, ప్రిన్సిపాల్ నాగభాస్కర్ మాట్లాడారు. భారతీయ ప్రమాణాలకు సంబంధించిన బ్యూరో ఆఫ్ ఇండియా అనేది దేశంలోని వివిధ ఉత్పత్తులు, సేవలకు నాణ్యమైన బెంచ్ మార్కును సెట్ చేయడంలోను, నిర్వహించడంలోనూ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పలు అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, డైరెక్టర్ రోశయ్య, మెకానికల్ హెచ్‌వోడీ కె.ప్రసాదరావు, స్టాండర్డ్ క్లబ్ కో-ఆర్డినేటర్ ఆర్.విజయకృష్ణ పాల్గొన్నారు.

చనుబండలో డెంగీ జ్వరాలు లేవు

చాట్రాయి: మండలంలోని చనుబండలో డెంగీ జ్వరాలు లేవని ఏలూరు జిల్లా ఆరోగ్య శాఖాధికారి డి.ఆశ తెలిపారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన పర్సా శ్రీనివాసరావు అనే వ్యక్తికి ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడుతూ సుగర్ లెవెల్స్, ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వలన విజయవాడ ఆంధ్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. గ్రామంలో వైద్య సిబ్బందితో ప్రతి ఇంటికి సర్వే చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.



తిరువూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, నాయకులు



కొండపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, నాయకులు



నూజివీడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు

పేదల పెన్నిధి వైఎస్సార్

తిరువూరు, మైలవరం నూజివీడు నియోజకవర్గంలో వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు శనివారం నిర్వహించారు. ఆయా మండల కేంద్రాలు, పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నూజివీడు: పట్టణంలోని చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ వైస్‌చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రాము, క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోటమ్మ నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గబ్బర్, వినయ్, సుగుణరావు, రూత్‌మెర్సీ, అశోక్, మున్షీ పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన పాలన అందించిన వైఎస్సార్

తిరువూరు: గతంలో ఏ ముఖ్యమంత్రీ చేపట్టని రీతి లో సంక్షేమపథకాలు అమలు చేసి దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఆదర్శప్రాయుడిగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పేదవర్గాల మనసెరిగి సుపరిపాలన అందించిన వైఎస్సార్ చిరకాలం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారన్నారు. తిరువూరు జైబావి సెంటర్, బోయకాలనీ, అశోక్‌నగర్, పీటీకొత్తూరు, రాజుపేట చెక్‌పోస్టు సెంటర్లలోని వైఎస్ విగ్రహాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, నగరపంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, జెడ్పీటీసీ సభ్యులు లోకేశ్వరరెడ్డి, యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీలు వనజాక్షి, భారతి, పీఏసీఎస్ అధ్యక్షులు గోపిరెడ్డి, నవీన్, సీతారామయ్య, నగర పంచాయతీ కౌన్సిలర్లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, ప్రసాద్, దుర్గారావు, చిన్నా, సుందరకుమార్, ప్రకాష్‌రెడ్డి, సత్యనా రాయణ, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్‌చైర్మన్ రేగళ్ల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలో ని పెద్దవరం, ఆంజనేయపురం, మునుకుళ్ల, అక్కపాలెం, కోకిలంపాడు, మల్లేల తదితర గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు.

పేదల గుండెచప్పుడు వైఎస్సార్

ఇబ్రహీంపట్నం: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలతో పేదల గుండె చప్పుడుగా నిలిచారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో ఆయన విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఎందరో పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని తెలిపారు. ఆరోగ్యశ్రీతో పేదల ఇంటి ఆరోగ్య సిరులు కురిపించారన్నారు. ఆయన బాటలో కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ పాలడుగు జోత్స్న, పీఏసీఎస్ చైర్మన్ ఎం.శివారెడ్డి, నాయకులు మిక్కిలి శరభయ్య, గురవయ్య, అంకమోహనరావు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. జూపూడిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ పాలడుగు జోత్స్న, దుర్గాప్రసాద్, జానీ, పఠాన్‌నాగులు, బాలాజీ, రాఘవులు, చిన్నయ్య, వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి నూతన పెన్షన్లు పంపిణీ చేశారు.

ఆగిరిపల్లిలో..

నూజివీడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని శనివారం ఆగిరిపల్లిలో వైఎస్సార్ సీపీ ఆగిరిపల్లి మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల అనూష, ఎంపీటీసీ సభ్యుడు గోపీ, నాగుల్ మీరా, జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మద్దా హరిబాబు, ఉపాధ్యక్షురాలు తులిమెల్లి పావనజ్యోతి సుజనకుమారి, సీతారామపురం సర్పంచ్ మురళీ, శ్రీనివాసరావు, సక్కేశ్వరరావు, భాస్కరప్రసాద్, ఇస్సాక్, కాంచనరావు, బాషా పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని జి.కొండూరులో శనివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు పులివాగు పక్కనే ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. అదేవిధంగా టమాటా మార్కెట్ సమీపంలో, జర్నలిస్టు కాలనీలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇంజినీరింగ్ కళాశాల్లో..

వెల్వడం(మైలవరం): దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతిని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు. కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. మైలవరం మండలం వెల్వడంలో గ్రంథాలయం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మిల్లు వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: గంపలగూడెం గాంధీసెంటర్, రామ్మోహన్, మంజూ సెంటర్లతోపాటు మండలంలోని పలుచోట్ల నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో వైఎస్సార్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరసింహారావు, నాయకులు ఆలపాటి ఉమామహేశ్వరరావు, బొల్లా కరుణాకరరావు, కోట దాసు, అల్లు కృష్ణారెడ్డి, గొర్ల రామిరెడ్డి, కొత్తగుండ్ల వంశీ, కోట సునీత, విక్కుర్తి నరసింహారావు, చెన్నుపాటి శేషగిరిరావు, ఇదుపులపాటి రాంబాబు, కే లక్ష్మీనారాయణ, ఎం.నాగమల్లేశ్వరరావు, పి.ఆంజనేయులు, సీహెచ్ భాస్కర రెడ్డి, అట్లూరి వెంకట కృష్ణారెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీసభ్యులు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేది దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కరేనని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బూరుగుగూడెం, చాట్రాయిగ్రామాల్లో శనివారం నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయ న మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దామెర ప్రసాదుబాబు, బుచ్చి బాబు, చెన్నారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జగన్మోహనరావు, శ్రీనివాసరావు, బూరుగుగూడెంలో పార్టీ నా యకులు మోహనరావు, సూరిబాబు, సుబ్బారావు పాల్గొన్నారు. పోలవరంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ, జెడ్పీటీసీ చెలికాని అనూషా, నరసింహారావుపాలెంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చనుబండలో వెంకటేశ్వరావు, చినబాబు, పరమేశ్వరరావు, పోతనపల్లిలో వాసు పాల్గొన్నారు.

ఎంబీఏ ఆధ్వర్యంలో..

మైలవరం: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాని మైలవరం బార్ అసోసియేషన్(ఎంబీఏ) హాల్లో శనివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు మాదు ఆంజనే యులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బు ద్దారపు వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు రవికుమార్, న్యాయవాదులు ఎం.శరత్ బాబు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి శనివారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమల్లేశ్వరి, మాజీ వైస్ ఎంపీపీ దుర్గారావు, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రెడ్డి ముత్యాలరావు, ఏఎంసీ డైరెక్టర్ శేషగిరి పాల్గొన్నారు.

పుట్రేలలో..

విస్సన్నపేట మండలంలోని పుట్రేల సెంటర్‌లో, ఈస్ట్ మాలపల్లిలో ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద నాయకులు నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ కారుమంచి స్వాతి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దామోదరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ వేంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎ.కొండూరులో..

ఎ.కొండూరు: మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, గొల్లమండల, కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు, కంభంపాడు, రేపూడి, కోడూరు, పోలిశెట్టిపాడు, జీళ్లకుంట, మాధవరం, వల్లపంట్ల, గోపాలపురం, అట్ల ప్రగడ తదితర గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నాయకులు శనివారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు భూక్యగనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నరెడ్ల వీరారెడ్డి, వైస్ ఎంపీపీలు జి.శివారెడ్డి, ఎస్.పద్మ, వజ్రాల బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఆంజనేయులు, టి.వెంకటేశ్వరరెడ్డి, ఎ.వెంకటరెడ్డి, కోట పుల్లారావు, కె.చెన్నారావు, వైకుంఠరావు, పి.చంద్రమోహనరావు, రాజేష్, వెంకయ్య పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పార్టీ కార్యాలయాల్లో, మద్దులపర్వ, రెడ్డిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం జరుపుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, సర్పంచ్ మల్లాది రాణీ, వైస్ ఎంపీపీ రాబర్టు, ఎంపీటీసీ సభ్యుడు వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బాబురావు, ప్రసాద్, నాయకులు జమలారెడ్డి, ముచ్చనపల్లి సర్పంచ్ జమలయ్య, శ్రీరామపురం సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు మారయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తమ్మిక తిరుపతిరావు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు సుధాకర్, మండల కో-ఆప్షన్ సభ్యులు బడేసాహెబ్ పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కె.తాడేపల్లిలో..

విజయవాడరూరల్: కొత్తూరు తాడేపల్లి వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వద్ద శనివారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి జరిగింది. వైఎస్సార్ చిత్రపటానికి సొసైటీ చైర్మన్ ఎల్.పుండరీకవర్మ, గ్రామ పార్టీ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ బాజీ తదితరులు నివాళులర్పించారు. షాబాదు, జక్కంపూడి గ్రామాల్లో గ్రామ పార్టీ కన్వీనర్లు ఎల్.వెంకటకృష్ణ, గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఎడ్ల మధుసూదనరావు, హిమాప్రసాద్ పాల్గొన్నారు.



జి.కొండూరు పులివాగు పక్కనే ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గంపలగూడెం మండలం ఊటుకూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గంపలగూడెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళి



మైలవరంలో అన్నదానం చేస్తున్న అప్పిడి సత్యనారాయణరెడ్డి, వెంకట్రావు, ఎంపీపీ



చాట్రాయిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దేశిరెడ్డి తదితరులు



రెడ్డిగూడెంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



కె.తాడేపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు



ఆగిరిపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రక్షణనిధి



విస్సన్నపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి



కంభంపాడులో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నాగలక్ష్మి తదితరులు

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



నూజివీడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: చంద్రబాబు, లోకేష్ మోసగాళ్లని, ఎన్నికలు దగ్గర పడేసరికి ప్రజలు గుర్తుకువస్తారని, వారు ఇచ్చే హామీలన్నీ మోసపూరితమని, ప్రజలు వాటిని నమ్మి మరోసారి మోసపోవద్దని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకు నూజివీడులో శనివారం భారీ బైక్ ర్యాలీని పట్టణ పురవీధుల్లో నిర్వహించారు. అనంతరం స్థానిక చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవిని, పార్టీని లాక్కొన్న చంద్రబాబుకి ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య అని ధ్వజమెత్తారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తరువాత రుణమాఫీ చేయకుండా మోసం చేశారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి నూజివీడు ప్రాంతంలో ట్రిపుల్ ఐటీ, ఎమ్మార్ అప్పారావు కాలనీ, కృష్ణా జలాల పథకం, యనమదల వద్ద రెండు ఎత్తిపోతల పథకాలు, గురుకుల పాఠశాలకు భవన సదుపాయం, మామిడి పరిశోధనా స్థానం అభివృద్ధి, మ్యాంగో ప్రాసెసింగ్ సెంటర్ తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఐదేళ్ల పాలనలో చేస్తే, చంద్రబాబు మూడుసార్లు నూజివీడు వచ్చి మూడు మొక్కలు నాటి వెళ్లారన్నారు. ఓటుకు నోటు కేసులో పట్టుబడి హైదరాబాద్ నుంచి విజయవాడకు పారిపోయి వచ్చాడన్నారు. 700 సంవత్సరాల చరిత్ర తమ వంశానిదని, 40ఏళ్లు కూడా లేని లోకేష్ బూతులు మాట్లాడుతూ లోఫర్‌గా మారాడని మండిపడ్డారు. ఈ నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో నూజివీడు ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రూ.21.30 కోట్లతో ఏరియా ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణం, రూ.45 కోట్లతో నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధి, రమణక్కపేట, నూజివీడులోని కోనేరుపేట, ఎమ్మార్ అప్పారావు కాలనీ, ఆగిరిపల్లిలో ఆస్పత్రుల నిర్మాణం, నూజివీడు పట్టణానికి మైలవరం రోడ్డులో రూ.25 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు, రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పల్ప్ యూనిట్ మంజూరు, నియోజకవర్గంలో దాదాపు 10 వేల మందికి నివేశన స్థలాలను ఇవ్వడమే కాకుండా అందరికి గృహాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీ స్టేట్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు ప్రతాప్, వీరబాబు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఆద్యుడు వైఎస్సార్



చింతలవల్లిలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంపీ కోటగిరి శ్రీధర్

ముసునూరు: సంక్షేమ పాలనకు ఆద్యుడుగా, ప్రజలందరికీ ఆరాధ్యుడిగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు. వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి సభలను మండల వ్యాప్తంగా శనివారం నిర్వహించారు. చింతలవల్లిలో జెడ్పీటీసీ సభభ్యుడు డా.వరికూటి ప్రతాప్ అధ్యక్షతన దివంగత వైఎస్సార్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే, ఎంపీ ఆవిష్కరించారు. స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, స్థానిక సర్పంచ్‌లు కంచర్ల వాణి, పిల్లి సత్యనారాయణ, ఎంపీటీసీలు పి.సుధాకర్, కె.వెంకమ్మ, ఖాలీషా మస్తాన్ వలి, సొసైటీల అధ్యక్షుడు గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. గోపవరం, కాట్రేనిపాడులో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

తిరువూరు: విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి చేపట్టిన స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం తిరువూరు మండలంలోని పాఠశాలల్లో శనివారం నిర్వహించారు. గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల, తిరువూరు రాజుపేట ఎంపీయూపీ స్కూలు, వామకుంట్ల స్కూళ్లలో స్వచ్ఛ పఖ్వాడా నిర్వహించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మైలవరం: మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ఎంపీపీ పాఠశాల హెచ్ఎం గోపాల్ తెలిపారు. 6వ వార్డులోని ఎంపీపీ పాఠశాలలో కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు హెచ్ఎం పేర్కొన్నారు.

పోషకాహారంపై గర్భిణులకు అవగాహన

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతల పోషకాహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసీడీఎస్ ఈలప్రోలు సెక్టార్ సూపర్ వైజర్ రమాదేవి శనివారం అవగాహన కల్పించారు. జూపూడిలో అంగన్‌వాడీ టీచర్ నిర్మల గర్భిణులకు పోషణ కిట్లు అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

ఎ.కొండూరు: మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన జి.సోమిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినట్లు పీఏసీఎస్ చైర్మన్ అత్తునూరి వెంకటరెడ్డి శనివారం తెలిపారు. పీఏసీఎస్ సంఘ సభ్యుడు మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు మృతుడి కుటుంబానికి అందించామన్నారు.